క్లుప్తంగా

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

హుజూరాబాద్ : మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు గణేశ్ నగర్ స్కూల్‌లో బుధవారం కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. 110 మందికి పరీక్షలు చేయగా, ఏడుగురికి రీడింగ్ అద్దాలు, ఇద్దరికి ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలను అందజేశారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బర్మావత్ యాదగిరి నాయక్ కోరారు. మెడికల్ ఆఫీసర్ శ్యామ్ ప్రసాద్, డాక్టర్ మనోచిత్ర, ఎంపీవో రఘోత్తం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ ఎం.కిషన్‌రావు , అంగన్‌వాడీ టీచర్ అంజలి, మున్సిపల్, ఆరోగ్యశాఖ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగులో 'బంద్'



షెట్టర్ మూసివేస్తున్న నాయకులు

రామడుగు : ఎస్సై అనిల్ యాదవ్‌ను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండలంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బంద్ పాటించారు. ఇక్కడ బీజేపీ నాయకులు కట్ట రవీందర్, ఎడవెల్లి రాజిరెడ్డి, పూరెల్ల శ్రీకాంత్ గౌడ్, అంజిబాబు, మాడిశెటి జయంత్, జితేందర్, పలువురు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

హుజూరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ పురపాలక సంఘం 18వ వార్డు నూతన కమిటీలను కౌన్సిలర్ ప్రతాప మంజుల-కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ 18వ వార్డు కమిటీ అధ్యక్షుడిగా భూసారపు సంతోష్, యువజన విభాగం అధ్యక్షుడిగా ప్రతాప నాగరాజు, రైతు విభాగం అధ్యక్షుడిగా ప్రతాప మొండయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా ఎండీ హైమద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా ప్రతాప శరత్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కోహెడ శారద, బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా మాడిశెట్టి రాజమౌళి, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎడ్ల వీరేందర్‌ను నియమించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హనుమాన్ దేవస్థానం చైర్మన్ భూసారపు బాపూరావు, నాయకులు భూసారపు వెంకటేశ్, ప్రతాప రాజు, ప్రతాప విక్రమ్, భూసారపు కనకయ్య, నన్నపనేని మణిదీప్, వాసు, ప్రతాప కొండయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు.

పుస్తెమెట్టెల అందజేత



పుస్తె మెట్టెలు అందజేస్తున్న సర్పంచ్

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని శాలపల్లి ఇందిరానగర్‌లో బందెల చిలకమ్మ - మల్లయ్య దంపతుల కుమార్తె వివాహానికి బుధవారం సర్పంచ్ కొడిగూటి శారద ప్రవీణ్ హాజరయ్యారు. సందర్భంగా సర్పంచ్ వధువుకు పుస్తె మెట్టెలు అందజేశారు. గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్: ఆదర్శ కళాశాలల్లో 2023 -24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తిమ్మాపూర్ ఆదర్శ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆదిత్య సూచించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ఒక్కో గ్రూప్ లో 40 సీట్ల అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం ఉందని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జీలుగ విత్తనాలు పంపిణీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ఏవో

గన్నేరువరం : మండలకేంద్రంలోని కరీంనగర్ జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను బుధవారం జెడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి పంపిణీ చేశారు. డీసీఎంఎస్‌లో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బస్తా 30 కేజీలకు ధర రూ. 843కు లభిస్తోందని, ఇది రెండెకరాల్లో సాగు చేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా డైరెక్టర్ గొల్లపల్లి రవి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర వెంకటేశ్వర్లు, గ్రామ కో ఆర్డినేటర్ కాంతాల కిషన్‌రెడ్డి, న్యాత సుధాకర్, డీసీఎంఎస్ నిర్వాహకుడు భూమాడి శ్రీధర్ రెడ్డి, ఏఈవో సౌమ్య, భూమయ్య, ప్రభాకర్, మల్లేశం, ప్రతాప్‌రెడ్డి, రామస్వామి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

శుద్ధ జలానికి డిమాండ్

- వాటర్‌ప్లాంట్ల వద్ద తాగునీటి కోసం క్యూ..
- ఆటోల్లో పలు గ్రామాల్లో విక్రయం
- వేసవి దృష్ట్యా మరింత వినియోగం
- ఉపాధి పొందుతున్న నిర్వాహకులు



జంగపల్లిలో నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

గన్నేరువరం : శుద్ధ జలానికి మరింత డిమాండ్ పెరిగింది. గ్రామాల్లో ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు వస్తున్నా పలు ప్రాంతాల్లో లీకేజీతో కలుషిత నీరు సరఫరా అయి రోగాలబారిన పడుతున్నాయి. పలు గ్రామాల్లో కలుషిత నీటితో మలేరియా, టైఫాయిడ్, డెంగీ పలు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రజల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుండటంతో శుద్ధమైన నీటిని తాగుతున్నారు. దీంతో వాటర్‌ప్లాంట్ల వద్ద శుద్ధజలం కోసం క్యూ కడుతున్నారు.

ఏర్పాటుకు ముందుకొస్తున్న యువత..

మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా 21,780 మంది జనాభా ఉన్నారు. ప్రజలకు శుద్ధమైన నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒకటి చొప్పున వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ లేదా స్వచ్ఛంద సంస్థ, స్వయం ఉపాధి కోసం గ్రామంలో యువకులు వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లల్లో 20 లీటర్ల నీటికి రూ. 5, బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లల్లో 20 లీటర్లకు రూ.3, ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లల్లో 20 లీటర్లకు రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం స్వయం ఉపాధి కింద నీటి శుద్ధి కేంద్రాలను ప్రోత్సహిస్తుండటంతో వీటి ఏర్పాటుకు యువత ముందుకువస్తున్నారు.

వేసవిలో డిమాండ్..

వేసవిలో శుద్ధమైన నీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి సుమారు 4 నుంచి 5 లీటర్లు నీటి తాగుతారు. పెళ్లిళ్ల సీజన్, శుభకార్యాలు ఉండటంతో నీటి వినియోగం పెరిగింది. ఓ ఇంట్లో నలుగురు వ్యక్తులుంటే రోజూ 20 లీటర్ల నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో వాటర్ ప్లాంట్ నుంచి వేసవిలో 800 నుంచి లీటర్ల నుంచి 4 వేల లీటర్ల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. 24 గంటలు నీటి కొనుగోలుకు ఏటీడబ్ల్యూ కార్డు సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. రూ.3 రీచార్జ్ చేసుకుంటే 20 లీటర్ల శుద్ధనీటిని పొందవచ్చు. ఏటీఎం లాగానే ఎనీ టైం వాటర్ ఇవ్వడానికి ఈ కార్డు సదుపాయాన్ని ప్లాంట్ల నిర్వాహకులు కల్పించారు.

రోజూ 20 లీటర్లు



వేసవి దృష్ట్యా శుద్ధ జలానికి వినియోగం పెరిగింది. మా ఇంట్లో ఐదుగురు ఉండగా రోజూ 20 లీటర్ల నీటిని కొనుగోలు చేస్తున్నాం. ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించారు. కలుషిత నీరు తాగడం వల్ల రోగాలబారిన పడే అవకాశం ఉంది. ఎనిమిదేళ్లుగా ఈ నీటినే తాగుతున్నాం.

– గుంటుక రవీందర్, జంగపల్లి

ఆయా గ్రామాల్లో విక్రయం



ఆటోలో గన్నేరువరం, ఆయాగ్రామాల్లో ఇంటింటా, హోటళ్లు, ప్ర భుత్వ కార్యాలయాలకు క్యాన్లలో వాటర్ విక్రయిస్తాను. 20 లీటర్లకు రూ. 10 చొప్పున రోజూ 200 లీటర్లు, మిగతా రోజుల్లో 50 లీటర్ల వరకు విక్రయిస్తా. శుభాకార్యాలయాలకు కూల్ వాటర్‌ను అందిస్తాం ఒక్కోక్యాన్‌కు రూ. 30 చెల్లించా లి.

– దొగ్గల ప్రదీప్, గన్నేరువరం

బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..



బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్ల క్రితం వాటర్ ప్లాంట్ ఏ ర్పాటు చేశాం. వేసవిలో 20 లీటర్ల క్యాన్లు 500 వ రకు డిమాండ్ ఉంటోంది. మిగతా రోజుల్లో 250 క్యాన్ల నీటి వినియోగం జరుగుతోంది. పాలకవర్గం సహకారంతో శుద్ధనీటిని అందిస్తున్నాం.

– అటికం శారద, జంగపల్లి సర్పంచ్

ముగిసిన సీఎం కప్ క్రీడాపోటీలు



క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

హుజూరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 15న ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిశాయి. ఆర్డీవో హరిసింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి హాజరై జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య, ఎస్ఐ రాజన్న, ఎంఈవో కేవీ నరసింహా రెడ్డి, హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కబడ్డీ క్లబ్ అధ్యక్షుడు కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మంతెన శ్రీనివాస్ ఎంపీవో సురేందర్, పీడీ సొల్లు సారయ్య, పీఈటీ వై. రవికుమార్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జమ్మికుంట: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ శ్రీరాం శ్యామ్ అన్నారు. పట్టణంలోని బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్, ఎంపీడీవో కల్పన, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీవో సతీశ్‌కుమార్, పీఈటీలు శేఖర్, శ్రీనివాస్, సత్యనా రా యణ, ప్రేమలత, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాల అందజేత

గన్నేరువరం: మండలకేంద్రంలో సీఎం కప్ క్రీడలు ముగిశాయి. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎంపీపీ మల్లారెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో స్వాతి, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో నర్సింహారెడ్డి, సర్పంచ్ చింతలపల్లి నర్సింహా రెడ్డి, ఏఎస్సై లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, పీఈటీ రాజబాబు, పీడీ బాబు శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ బుర్ర మల్లేశం, నాయకులు పుల్లెల లక్ష్మణ్, బొడ్డు సునిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జెడ్పీ పాఠశాలలో బుధవారం క్రీడాకారులకు డీఆర్డీవో శ్రీలతా రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బషీరొద్దీన్, పీఈటీలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ : యువత క్రీడలపై దృష్టి సారించాలని ఎంపీపీ కేతిరెడ్డి వనిత అన్నారు. మండలంలోని మహాత్మానగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సీఎం కప్ మండలస్థాయి క్రీడలు బుధవారం ముగిశాయి. విజేతలకు ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి మెమెంటో అందజేశారు. ప్రత్యేకాధికారి జయశంకర్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో కోడం కనకయ్య, ఎంఈఓ శ్రీనివాస రెడ్డి, ఎంపీఓ కిరణ్ కుమార్, ఎంపీటీసీ ముప్పిడి సంపత్ రెడ్డి, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ రాజేశ్, పీడీ సమ్మయ్య, పీఈటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవీందర్

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. బుధవారం మండల మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ పన్యాల ప్రభాకర్‌రెడ్డి, పోటు మల్లారెడ్డి, ఐకేపీ సీసీ సత్యనారాయణ, తదితరులున్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

వీణవంక: మండలంలోని ఇప్పలపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎనగంటి రవీందర్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఈదునూరి ప్రశాంత్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ముదిగంటి కల్పన, ఉపాధ్యక్షురాలిగా కొయ్యడ ఎల్లమ్మ, యూత్ అధ్యక్షుడిగా కొయ్యడ మొగిళి, ఉపాధ్యక్షుడిగా వేల్పుల సాగర్, రైతు విభాగం అధ్యక్షుడిగా ముదిగంటి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఐలయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా బత్తిని అరుణ్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎనగంటి కిరణ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి మధు సూదన్‌రెడ్డి, ముదిగంటి శ్యాం సుందర్ రెడ్డి, మెతుకు కోమల్ రెడ్డి, కర్నాల రాజేందర్, నర్సింహరెడ్డి, రాజు, సందీప్‌రెడ్డి, ఉన్నారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని పోతిరెడ్డిపేటలో సర్పంచ్ తాటికొండ పుల్లాచారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ, అనుబంధ కమిటీలను నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చెన్నోజు రమేశ్, ఉపాధ్యక్షుడిగా బండ అజయ్‌ను నియమించారు. ఎంపీటీసీ మంతెన శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింత శ్రావణ్, రైతు సమన్వయ సమితి నాయకులు చొల్లేటి కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ బక్కారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కన్నబోయిన శ్రీనివాస్ తదితరులున్నారు.

కనుకులగిద్దెలో..



కానిగంట శ్రీనివాస్ రెడ్డి

మండలంలోని కనుకులగిద్దెలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కానిగంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గోపు పాపిరెడ్డి, యువజన అధ్యక్షుడిగా పనూరి వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా చంద్రయ్య, వ్యవసాయ కమిటీ అధ్యక్షుడిగా బోయిని రాజులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగెం ఐలయ్య, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఎంపీటీసీ కంకణాల వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కంకణాల వెంకట్రాం రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రమేశ్ రెడ్డి, ఉప సర్పంచ్ జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

'ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి'



నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

చిగురుమామిడి : మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయబ్ తహశీల్దార్ రవికుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మిట్టపెల్లి ఆదర్శ్ మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు కార్పొరేట్ కళాశాలకు వెళ్తున్నారన్నారు. యూత్ కాంగ్రెస్ మండలశాఖ ఉపాధ్యక్షుడు గుట్టు ప్రశాంత్, కార్యదర్శి జిల్లెల్ల రమేశ్, గాగిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మగాని రాజు, నాయకులు రిషీ, వరుణ్, రాజు, అరవింద్, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న లచ్చయ్య

గంగాధర: మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన టేల ముత్తయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన తూడి లచ్చయ్య బుధవారం రూ.10వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ముత్తయ్య భార్య అనారోగ్యంతో బాధపడుతోంది. ఆస్పత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం కోసం అందజేసినట్లు తెలిపారు.

అధికారులు హాజరుకాకపోతే సమావేశాలు ఎందుకు?

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

గంగాధర : మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరుకాకుండా కాకుంటే సమావేశాలు నిర్వహించడం ఎందుకని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ శ్రీరాం మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని గట్టుభూత్కూర్ సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడం లేదని మల్లాపూర్ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నాడు. స్థలాలు చూపకుండా మొక్కలు ఎలా నాటాలని సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ ప్రశ్నించారు. అకాలవర్షాలకు కూరగాయల తోటలు దెబ్బతిన్నా ఏ అధికారి రాలేదని వెంకటాయిపల్లి సర్పంచ్ సిరిమల్ల మేఘరాజు అన్నారు. ఎంపీపీ శ్రీరాం మధుకర్ మాట్లాడుతూ సమావేశానికి హా జరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫి ర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీపీతో పా టు, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, సీడీపీవో కస్తూరి, మా ర్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, ఆర్‌బీ ఎస్ కో ఆర్డినేటర్ పుల్కం గంగన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

హుజూరాబాద్ : పట్టణంలోని వరంగల్ రోడ్డులో పెద్ద మోరి పక్కన నుంచి బతుకమ్మ సొళ్లకు వెళ్లే రహదారిని నాగరాజు అనే వ్యక్తి ప్రధాన రహదారి నుంచి బీఎస్సార్ గార్డెన్‌కు వెళ్లే రోడ్డు, కిందివాడకు వెళ్లే రోడ్డును రాత్రికి రాత్రే జేసీబీతో తవ్వాడని బీఎస్ఆర్ గార్డెన్ మేనేజర్ మంచికట్ల శ్రీనివాస్ తహసీల్దార్ కోమల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు బుధవారం ఫిర్యాదు చేశారు. నాగరాజు భూమి పక్కన మున్సిపల్ నుంచి బీఎస్ఆర్ గార్డెన్‌కు కిందివాడకు వెళ్లేందుకు 30 ఫీట్ల రోడ్డుకు అనుమతి ఉందని, అయితే ఆ స్థలం తనదేనంటూ గార్డెన్ నిర్వాహకులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై విచారణ చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పనిముట్లు అందజేత



తట్టలు అందజేస్తున్న సర్పంచ్

గంగాధర: మండలంలోని గట్టు భూత్కూర్‌లో ఉపాధిహామీ కూలీలకు పనిముట్లను బుధవారం సర్పంచ్ కంకణాల విజయేందర్ రెడ్డి అందజేశారు. పనిచేసేందుకు తట్టలు, పారలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పనిముట్లతో పాటు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

పల్లె దవాఖాన నిర్మాణానికి స్థల పరిశీలన



ఆరోగ్య ఉప కేంద్రానికి భూమిపూజ చేస్తున్న వైద్య సిబ్బంది

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని సింగపూర్ పల్లె దవాఖానకు భవన నిర్మాణానికి బుధవారం తహసీల్దార్ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. మండలంలో సొంత భవనాలు లేని ఆరోగ్య ఉప కేంద్రాలకు స్థలాన్ని పరిశీలించి జిల్లా, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. ఈ మేరకు వైద్య సిబ్బంది భూమిపూజ చేశారు. పోతిరెడ్డిపల్లెలో సర్పంచ్ తాటికొండ పుల్లాచారి ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.

వైభవంగా బీరప్ప ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట, వెలిచాల గ్రామ పరిధిలోని కిష్టారావుపల్లి గ్రామాల్లో బుధవారం బీరప్ప ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. కిష్టారావుపల్లిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వేంకటేశ్వర్‌రావు, గోపాల్‌రావుపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు పాల్గొని ప్రత్యేకంగా పూజలు చేశా రు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిన్నారం విద్యాసాగర్, ఒంటల కరుణాకర్ రెడ్డి, నరేశ్, శివ, శ్రీనివాస్, కట్ట రవీందర్, రవి, ఐలయ్య, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

మానకొండూర్: మండలంలోని ముంజంపల్లి శివారులోని జాలగుట్టకు చెందిన శివ (27) ఉదయ్‌కుమార్ (25) జాలగుట్ట నుంచి ఈదు ల గట్టిపల్లి స్టేజీ వైపు వెళ్తుండగా కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి పెట్రోల్ బంకు సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడగా ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వాహనదారుల ఇబ్బందులు

మానకొండూర్: మండలంలోని పోచంపల్లి గ్రామ శివారులోని డీబీఎం 6 ఉప కాలువ వంతెనపై బుధవారం రాత్రి టిప్పర్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పచ్చునూర్ వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఇసుక ట్రిప్పర్ డీబీఎం 6 ఉప కాలువ వంతెనపై నిలిచిపోయింది. వెల్ది, పోచంపల్లి మీదుగా వాహనాలు మళ్లించి రాకపోకలు సాగించారు. వంతెనపై టిప్పర్ నిలిచిపోవడంతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. చివరకు జేసీబీ సాయంతో టిప్పర్‌ను పక్కకు తప్పించడంతో రాకపోకలు సాగించారు.

'ఆరోగ్య అభ్యాస'

రామడుగు: మండలకేంద్రంలోని బెరా కా చర్చిలో బుధవారం వ్యాలీ ఆఫ్ బెరాకా మినిస్ట్రీస్ అధ్యక్షుడు పట్టెం అబ్రహం ఆధ్వర్యంలో సేవాభారత్ సహకారంతో ఆరోగ్య అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ మల్లేశం ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సేవా భారత్ కో ఆర్డినేటర్ ప్రదీప్, పౌలు, వెంకటేశం, పలువురు పాల్గొన్నారు.

భూమిపూజ

కొత్తపల్లి: పట్టణంలోని 4,5వ వార్డుల్లో రూ. 4.50 లక్షలతో చేపట్టే మంచినీటి పైప్‌లైన్ పనులకు బుధవారం మున్సిపల్‌చైర్మన్ రుద్రరాజు భూమిపూజ చేశారు. కౌన్సిలర్లు గున్నాల విజయ, మానుపాటి వేణుగోపాల్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఫక్రుద్దీన్, పాల్గొన్నారు.